PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

శుక్రవారం 22-05-2026 | పేజీలు : 6 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 260 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

జర్నలిస్టులకు ఆహ్వానం

నూతనంగా ప్రారంభించిన మేకార్తి దినపత్రిక పత్రికలో

అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు

జర్నలిస్టులు కావలెను

సంప్రదించాల్సిన నెంబర్స్

9014726022,6302041083

## ప్రధానిపై రాహుల్ విమర్శలు..

### తిప్పికొట్టిన భాజపా..



- ఆర్థిక సంక్షోభ సమయంలో ప్రధాని విదేశీ పర్యటనలపై రాహుల్ గాంధీ విమర్శలు
- ఇటలీలో 'మెలోడి' చాక్లెట్లు పంచుతూ బిజీగా ఉన్నారని వ్యాఖ్యలు
- ఇది నాయకత్వం కాదు.. కేవలం జిమ్మిక్కు మాత్రమేనని ఆరోపణ
- మోదీ చెప్పే పొదుపు చర్యలను ఆయనే పాటించడం లేదని విమర్శ
- పశ్చిమాసియా సంక్షోభంతో గ్యాస్, ఇంధనం, ఎరువుల సరఫరాపై ఆందోళన
- రాహుల్ వ్యాఖ్యలను ఖండించిన భాజపా నేత షెహజాద్ పూనావాలా
- పాక్ ప్రభావంతోనే రాహుల్ మాట్లాడుతున్నారని భాజపా ఆరోపణ

## తెలుగు రాష్ట్రాల్లో భానుడి ప్రతాపం..

### పిడుగురాళ్లలో 47.6, నిర్మల్‌లో 46.5 డిగ్రీలు

- తెలుగు రాష్ట్రాల్లో ఎండలు మండిపోతున్నాయి. భానుడు తన ప్రతాపం చూపిస్తున్నాడు. తెలంగాణలో 19 జిల్లాల్లో 46 డిగ్రీలకు పైగా, ఏపీలో 11 జిల్లాల్లో 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.
- అత్యధికంగా ఏపీలో పిడుగురాళ్లలో 47.6, తెలంగాణలోని నిర్మల్‌లో 46.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైనట్లు అధికారులు తెలిపారు. ఏపీలో కంకిపాడు (కృష్ణా), నందనమారెళ్ల (మార్కాపురం)లో 46.1 డిగ్రీలు, తణుకులో 46 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.
- తెలంగాణలో హనుమకొండలో 46.4, జగిత్యాలలో 46.3, ఆదిలాబాద్‌లో 46.2 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్లు అధికారులు తెలిపారు. రానున్న నాలుగు రోజుల్లో ఎండల తీవ్రత మరింత పెరగనుందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది.

2లో



| ఏపీలో అత్యధిక ఉష్ణోగ్రతలు | |
|---|---|
| పిడుగురాళ్ల (గుంటూరు) | 47.6°C |
| కంకిపాడు (కృష్ణా) | 46.1°C |
| నందనమారెళ్ల (మార్కాపురం) | 46.1°C |
| తణుకు (పశ్చిమ గోదావరి) | 46.0°C |

| తెలంగాణలో అత్యధిక ఉష్ణోగ్రతలు | |
|---|---|
| నిర్మల్ | 46.5°C |
| హనుమకొండ | 46.4°C |
| జగిత్యాల | 46.3°C |
| ఆదిలాబాద్ | 46.2°C |

**విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరిక**

రానున్న నాలుగు రోజుల్లో ఎండల తీవ్రత మరింత పెరగనుంది. జాగ్రత్తలు తప్పనిసరి.

తగినంత నీరు తాగండి | మధ్యాహ్నం పూట బయటకు వెళ్లవద్దు | తల కప్పుకోవాలి, రక్షణగా ఉండాలి | చెట్ల నీడలో ఉండండి

## మత్స్యకారులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం:

### డిప్యూటీ సీఎం పవన్



అమరావతి: ఆర్థిక ఇబ్బందులున్నా మత్స్యకారులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ కూటమి ప్రభుత్వం రెండో ఏడాది కూడా వేట నిషేధ సమయంలో ఇచ్చే ఆర్థిక భృతిని విడుదల చేసిందని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. మత్స్యకారుల సంక్షేమం పట్ల ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతకు ఇది నిదర్శనంగా అభివర్ణించారు.

పేజి 2లో ▶

## సిఎం రేవంత్‌ను కలిసిన ట్రైనీ ఐఎఎస్‌లు



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని 2025 బ్యాచ్ ట్రైనీ ఐఏఎస్ అధికారులు కలుసుకున్నారు. ఎంసీఆర్ హెచ్ఆర్‌డి బోధి పెవిలియన్‌లో వీరు మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ మావేశంలో సంస్థ వైస్ చైర్మన్ శాంతి కుమారి,కోర్స్ డైరెక్టర్ కందుకూరి ఉషారాణిలు కూడా పాల్గొన్నారు.

## డ్రగ్స్ బాధితులకు డీ అడిక్షన్ సెంటర్లు



- సైబర్ క్రైమ్ నియంత్రణపై సమగ్ర నివేదిక
- ఫోరెన్సిక్, డేటా సెంటర్లను పెంచాలి
- ప్రభుత్వాదాయంపై గండికొట్టే వారిపై విజిలెన్స్
- పోలీస్ ఉన్నతాధికారులతో భేటీలో సిఎం రేవంత్

డ్రగ్స్ బాధితుల కోసం ప్రత్యేక డి అడిక్షన్ సెంటర్లు ఏర్పాటు చేయాలని సిఎం రేవంత్ అధికారులను ఆదేశించారు. ఎంసీఆర్ హెచ్ ఆర్‌డి బోధి పెవిలియన్ లో పోలీస్ సీనియర్ అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం అయ్యారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, రాష్ట్ర భద్రతా సలహాదారు శివధర్ రెడ్డి,డీజీపీ సీవీ ఆనంద్, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి ,అదనపు డీజీ లు,పోలీస్ కమిషనర్ లు,ఐజీ లు.సమావేశంలో పాల్గొన్నారు.

## ఆలయ కోనేరులో పడి ముగ్గురు చిన్నారుల మృతి



మేడిపల్లి: తెలంగాణలోని జగిత్యాల జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. మేడిపల్లి మండలం కొండాపూర్‌లోని శివగంగ ఆలయ కోనేరులో ప్రమాదవశాత్తు పడి ముగ్గురు చిన్నారులు మృతి చెందారు. వీరిలో ఇద్దరు బాలురు, ఒక బాలిక ఉన్నారు. మృతులను కొండాపూర్ గ్రామానికి చెందిన అడ్లగట్ట శేఖర్ కుమారుడు శరవింద్ శివ (7), శేఖర్ తోడల్లుడు రాజేంద్ర ప్రసాద్ కుమారుడు మన్విత్ సాయి (11), కుమార్తె మనస్విని (8)గా గుర్తించారు.

పేజి 2లో ▶



## విచారణకు సహకరించాలనే నా కుమారుడిని అప్పగించా:

- భాజపాలో ప్రతి కార్యకర్త సుశిక్షితుడేనని బండి సంజయ్ వ్యాఖ్యలు
- పార్టీ కార్యకర్తలకు భాజపాపై అపారమైన కమిట్‌మెంట్ ఉందన్నారు
- చనిపోయిన తర్వాత కూడా భాజపా జెండా కప్పాలని కోరుకుంటారని వ్యాఖ్య
- తనపై ఇతర పార్టీలు అసత్య ఆరోపణలు చేస్తున్నాయని ఆరోపణ

2లో

## గంగమాంబను దర్శించుకున్న సీఎం చంద్రబాబు దంపతులు



చిత్తూరు జిల్లా కుప్పం శ్రీప్రసన్న తిరుపతి గంగమాంబ జాతరలో ముఖ్యమంత్రి చంద్రబాబు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. కుప్పం పర్యటనలో భాగంగా ఉండవల్లి నుంచి హెలికాప్టర్ ద్వారా తుమ్మిసి హెలిప్యాడ్‌కు వచ్చిన సీఎం.. కడపల్లెలోని ఆయన స్వగృహానికి చేరుకున్నారు. తెదేపా నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. అనంతరం రోడ్డు మార్గంలో శ్రీప్రసన్న తిరుపతి గంగమాంబ ఆలయానికి చేరుకున్న సీఎంకు.. అర్చకులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. జాతర సందర్భంగా అమ్మవారికి కుటుంబ సమేతంగా పట్టువస్త్రాలను సమర్పించి.. ప్రత్యేకపూజలు చేశారు.

పేజి 2లో ▶

## విద్యారంగంలో పెట్టుబడులకు FRBM మినహాయింపు ఇవ్వండి:



2లో

## మెట్రోకు సూత్రప్రాయ అంగీకారానికి కేంద్రానికి అభ్యంతరం లేదు: కిషన్‌రెడ్డి



# సంపాదకీయం

## కొత్త ప్రపంచానికి భారత్ ఇటలీ బాట

భారత్--ఇటలీ ద్వైపాక్షిక సంబంధాలు కీలక మలుపులో నిలిచిన తరుణమిది. స్వేచ్ఛ, ప్రజాస్వామ్య విలువలు, భవిష్యత్తుపై సంయుక్త ఆశావహ దృక్పథం ప్రాతిపదికన ఇటీవలి కాలంలో ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యంగా అవి రూపాంతరం చెందాయి.అంతర్జాతీయ వ్యవస్థ ప్రగాఢ మార్పులకు లోనవుతున్న ప్రస్తుత సందర్భంలో అత్యున్నత రాజకీయ, సంస్థాగత స్థాయిలలో క్రమబద్ధ ఆదానప్రదానాలు రెండు దేశాల భాగస్వామ్యాన్ని నిర్దేశిస్తున్నాయి. ప్రస్తుత 21వ శతాబ్దంలో ఆయా దేశాల ఆవిష్కరణ సామర్థ్యం, ఇంధన పరివర్తన నిర్వహణ, వ్యూహాత్మక సార్వభౌమత్వ బలోపేతం తదితరాలు ప్రజా శ్రేయస్సు, జాతీయ భద్రత వంటి అంశాలపై ఆధారపడి ఉన్నాయి. ఈ విషయంలో మా ఉమ్మడి అవగాహనను రెండు దేశాల మధ్య సహకారం ప్రస్ఫుటం చేస్తోంది. ఈ దిశగా కొత్త పరస్పర పూరక బలాల ఏకీకరణ సహా ద్వైపాక్షిక బంధాన్ని మరింత పటిష్ఠంగా తీర్చిదిద్దడంపై మా నిబద్ధతను పునరుద్ఘాటిస్తున్నాం. అంతర్జాతీయ స్థాయి సూపర్ కంప్యూటర్ల తయారీ నైపుణ్యంతో పారిశ్రామిక కూడలిగా ప్రపంచంలో ఇటలీకి ప్రముఖ స్థానం ఉంది. అదేవిధంగా 100కు పైగా యూనికార్న్ సంస్థలు సహా 2,00,000 అంకుర సంస్థలతో భారత్ శరవేగంగా ఆర్థికవృద్ధిని సాధిస్తోంది. దీంతోపాటు ఇంజనీరింగ్ ప్రతిభ--విస్తృతి, ఆవిష్కరణ--వ్యవస్థాపనావరణ వ్యవస్థలను కలిగి ఉంది. రెండు దేశాలకుగల ఈ సామర్థ్యాల మధ్య శక్తిమంతమైన సమన్వయ సాధన లక్ష్యాన్ని మేము నిర్దేశించుకున్నాం. ఇది మా పారిశ్రామిక బలాలను పరస్పరం బలోపేతం చేసుకునే విలువల వ్యవస్థను సంయుక్తంగా సృష్టిస్తుంది.ద్వైపాక్షిక వాణిజ్యం, పెట్టుబడులు ఇనుమడించేందుకు ఐరోపా సమాఖ్య--భారత్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ) బాటలు వేస్తుంది. రక్షణ--ఏరోస్పేస్, కాలుష్య రహిత సాంకేతికతలు, యంత్రాలు, ఆటోమోటివ్ విడిభాగాలు, రసాయన--ఔషధ, జౌళి, వ్యవసాయ--ఆహార, పర్యాటకం సహా మరిన్ని రంగాలపై 'ఎఫ్‌టీఏ' దృష్టి సారిస్తుంది. తద్వారా 2029 నాటికి ఇటలీ--భారత్ మధ్య నిర్దేశిత 20 బిలియన్ యూరోల వాణిజ్య లక్ష్యాన్ని చేరడంతో సరిపెట్టకుండా దాన్ని అధిగమించాలన్నది మా ఆకాంక్ష.'మేడ్ ఇన్ ఇటలీ' అనేది అంతర్జాతీయంగా అత్యుత్తమ నాణ్యతకు పర్యాయ పదబంధం. ఇప్పుడిది 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమ నిర్దేశిత ఉన్నత నాణ్యత లక్ష్యంతో సహజ సమన్వయం ఏర్పరుచుకుంటుంది. ఈ నేపథ్యంలో భారత్ కోసం ఉత్పాదన దిశగా ఇటలీ వ్యాపార సంస్థలలో ఆసక్తి పెరుగుతోంది. మరోవైపు ఇటలీలో భారత పరిశ్రమల సంఖ్య కూడా పెరగడం (ప్రస్తుతం రెండువైపులా వీటి సంఖ్య 1000కి పైగానే) మా సరఫరా వ్యవస్థల ఏకీకరణను బలోపేతం చేసే సానుకూల సంకేతం.మా భాగస్వామ్యానికి సాంకేతిక ఆవిష్కరణలే పునాది. కృత్రిమ మేధ (ఏఐ), క్వాంటం కంప్యూటింగ్, అత్యాధునిక తయారీ, కీలక ఖనిజాలు, డిజిటల్ సదుపాయాలు వంటి రంగాల్లో నేటి పురోగమన వేగం రాబోయే దశాబ్దాల్లో సాంకేతిక విప్లవంగా రూపుదిద్దుకోగలదు. ఈ క్రమంలో చైతన్యవంతమైన భారత ఆవిష్కరణావరణ వ్యవస్థ, అత్యంత నైపుణ్యంగల వృత్తి నిపుణుల వనరులు, ఇటలీకిగల నవనవీన పారిశ్రామిక సామర్థ్యం మేళవింపుతో పైన పేర్కొన్న రంగాలన్నిటా మా సహకారం వ్యూహాత్మకంగా రూపొందుతుంది. రెండు దేశాల్లోని విశ్వవిద్యాలయాలు, పరిశోధన సంస్థల మధ్య పెరుగుతున్న భాగస్వామ్యం ఈ పరిణామశీలతకు ఇతోధికంగా తోడ్పడుతుంది. ఇక భారత సార్వజనీన డిజిటల్ మౌలిక సదుపాయాలకు ఇప్పటికే అనేక దేశాల్లో, ముఖ్యంగా వర్ధమాన ఆర్థిక వ్యవస్థలలో సానుకూల స్పందన లభిస్తోంది.కృత్రిమ మేధ రంగం.. మా రెండు దేశాలతోపాటు ప్రపంచ ఆర్థిక వ్యవస్థపైనా ఇప్పటికే తనదైన ముద్ర వేసింది. ఈ ఆధునిక సాంకేతికత పురోగమనం బాధ్యతాయుతంగా, మానవాళి కేంద్రితంగా కొనసాగేలా చూడటంలో భారత్, ఇటలీ కృషి చేస్తున్నాయి. ఈ దృక్కోణంతో 'ఏఐ'ని సార్వజనీన ప్రగతికి.. ప్రత్యేకించి వర్ధమాన దేశాలకు ఒక శక్తిమంతమైన సాధనంగా మేం పరిగణిస్తున్నాం. సాంకేతికత పరిజ్ఞానాలను మానవాళి కేంద్రితంగా ఉంచేందుకు 'మానవ్' పేరిట భారత్ ఒక దార్శనిక విధానం అనుసరిస్తోంది. అదేవిధంగా మానవతావాద సంప్రదాయంలో పాదుకున్న మానవ--కేంద్రక 'అల్గార్--ఎథిక్స్'ను ప్రోత్సహించడంలో ఇటలీ ముందంజ వేసింది. ఈ రెండు దృక్కోణాలు ప్రాతిపదికగా కృత్రిమ మేధ పరిజ్ఞానం సామాజిక సాధికారతను ఉత్తేజితం చేయాలన్నది మా భాగస్వామ్యం నిర్దేశించుకున్న లక్ష్యం. ఈ దిశగా భారత డిజిటల్ స్థాయిని, ఇటలీ నైతిక-- పారిశ్రామిక నైపుణ్యాన్ని మేళవిస్తూ సాంకేతిక పరిజ్ఞానం మానవాళి ఔన్నత్యానికి సేవలందించేలా భరోసా ఇవ్వడమే మా విధానం.డిజిటల్ సహకారం, సామర్థ్య వికాసం, పటిష్ఠ సైబర్ మౌలిక సదుపాయాల కల్పనలో ఉత్తమ విధానాల ఆదానప్రదానం ద్వారా ప్రతి దేశం 'ఏఐ'ని తీర్చిదిద్దుకోవాలన్నది మా నిశ్చితాభిప్రాయం. తదనుగుణంగా ప్రయోజనం పొందగలిగే సార్వత్రిక, విశ్వసనీయ, సమాన అవకాశాలుగల డిజిటల్ ప్రపంచ సృష్టి మా ధ్యేయం. ఇటలీ జీ7 అధ్యక్షతకు, న్యూఢిల్లీలో నిర్వహించిన 'ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్--2026' సత్ఫలితాలకు మూలం ఈ సంయుక్త దృక్పథమే. కృత్రిమ మేధను మానవాళి కోసం.. మానవ మేధ సృష్టించిన ఉపకరణంగా మాత్రమే భావించాలి. అంటే--ఆధునిక సాంకేతికత వ్యక్తులకు స్థానభ్రంశం కలిగించదని లేదా వారి ప్రాథమిక హక్కులకు భంగం కలిగించదని, ప్రజల వాక్స్వాతంత్ర్యాన్ని లేదా ప్రజాస్వామ్య ప్రక్రియలను తారుమారు చేయదని ప్రస్ఫుటం చేయడమే.అంతరిక్ష పరిశోధన, ఉపగ్రహ సాంకేతికతలలో భారత్ ఇప్పటికే అద్భుత ప్రగతి సాధించింది. ఇప్పుడిక ఇటలీ ఏరోస్పేస్ ఇంజనీరింగ్ నైపుణ్యం తోడ్పాటుతో సంయుక్త కార్యక్రమాలు చేపట్టడం సహా భావితరం సాంకేతిక పరిజ్ఞానాల రూపకల్పనకు గణనీయ అవకాశాలు అందివస్తాయి. ప్రపంచ దేశాల శ్రేయస్సుకు భరోసా లభించాలంటే జాతీయ భద్రత--స్థిరత్వం అత్యావశ్యకం. కాబట్టే రక్షణ--భద్రత, వ్యూహాత్మక సాంకేతికతలు వంటి రంగాల్లో సహకార బలోపేతానికి ఇటలీ, భారత్ సంకల్పించాయి. కీలక సముద్ర మార్గాల భద్రతకు భరోసాతోపాటు ఉగ్రవాదం, అంతర్జాతీయ నేర నెట్‌వర్క్‌లు, మాదకద్రవ్యాల దొంగ రవాణా, సైబర్ నేరాలు, మానవ అక్రమ రవాణా వంటి ముప్పులను ఎదుర్కొనగల సామర్థ్యాన్ని పటిష్ఠం చేయడంలో ఈ సహకారం దోహదం చేస్తుంది.మా భాగస్వామ్యానికి ఇంధన రంగం మరో మూలస్తంభం. వైవిధ్యభరిత ఇంధన వనరుల దిశగా ప్రపంచ ప్రస్థానంలో ఆవిష్కరణ, పెట్టుబడులు, సహకారం అత్యావశ్యకాలు. ఈ నేపథ్యంలో పునరుత్పాదక ఇంధనాల నుంచి హైడ్రోజన్ సాంకేతికతల దాకా.. స్మార్ట్ గ్రిడ్‌ల నుంచి పునరుత్థాన మౌలిక సదుపాయాల వరకూ భారత్ --ఇటలీ ఇప్పటికే సహకారం కొనసాగిస్తున్నాయి. గ్రీన్ హైడ్రోజన్ ఎగుమతుల కూడలిగా మారడం కోసం భారత్ కృషి ఫలితంగా మా భాగస్వామ్యానికి అసాధారణ సామర్థ్యం సమకూరుతోంది. పునరుత్పాదక మౌలిక సదుపాయాల కల్పనలో ఇటలీకిగల అత్యాధునిక సాంకేతికతతోపాటు ఐరోపాకు ఇంధన ముఖద్వారంగా దాని వ్యూహాత్మక పాత్రకు ఇది సంపూర్ణంగా తోడ్పడుతుంది. ఈ నేపథ్యంలో భారత్ నేతృత్వాన ఏర్పడిన అంతర్జాతీయ సౌర కూటమి (ఐఎస్ఏ), విపత్తు పునరుత్థాన మౌలిక సదుపాయాల కూటమి (సీడీఆర్ఐ), అంతర్జాతీయ జీవఇంధన కూటమి (జీబీఏ) వంటి సంకీర్ణ సంస్థల కృషిలో ఇతర దేశాలతోపాటు మా సహకారం కూడా కీలకం.భౌతిక, డిజిటల్, మానవ అనుసంధానమే మా భాగస్వామ్యాన్ని మరింతగా పెనవేసిన సూత్రం. అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థకు కీలక కేంద్రాలైన ఇండో--పసిఫిక్, మధ్యధరా ప్రాంతాల నడిబొడ్డున భారత్, ఇటలీ ఉన్నాయి. కాబట్టి, ఈ ప్రాంతాలను వేర్వేరు పరిధులుగా కాకుండా అంతకంతకూ పరస్పర సంధానితం అవుతున్న ప్రదేశాలుగా పరిగణించాలి. వాస్తవానికి.. హిందూ మహాసముద్రాన్ని ఐరోపాతో ముడిపెట్టే వాణిజ్య, సాంకేతిక, ఇంధన, డేటా సహా సమాలోచనలకు కీలక మార్గమైన భారత--మధ్యధరా ప్రాంతం ఆవిర్భావానికి మా రెండు దేశాలే ప్రత్యక్ష సాక్షులు. సరిగ్గా ఈ పరస్పర సంధాన క్రమంలోనే మన స్నేహబంధం సహజ రీతిలో ఒక ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యంగా పరిఢవిల్లుతూ-- రెండు ఖండాలను కలిపి, కొత్త ప్రపంచ గమనానికి రూపుదిద్దుతుంది.ఈ పరిస్థితుల నడుమ ఆధునిక రవాణా, మౌలిక సదుపాయాలు, డిజిటల్ నెట్‌వర్క్‌లు, ఇంధన వ్యవస్థలు,

## విద్యారంగంలో పెట్టుబడులకు FRBM మినహాయింపు ఇవ్వండి:

మొదటిపేజీ తరువాయి
దిల్లీ: కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క భేటీ అయ్యారు. రాష్ట్రానికి ఆర్థిక సాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. విద్యారంగంలో భారీ పెట్టుబడులు, మూలధన వ్యయాలకు అదనపు ఆర్థిక సాయం కోరారు.
సాస్కి పథకం కింద రూ.5వేల కోట్ల ప్రత్యేక సాయం, విద్యారంగంలో పెట్టుబడులకు ఎఫ్ఆర్‌బీఎం మినహాయింపు ఇవ్వాలని కేంద్రమంత్రిని భట్టి విక్రమార్క కోరారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రానికి ఇప్పటికే రూ.4,208 కోట్లు మంజూరైన విషయాన్ని ప్రస్తావిస్తూ.. రాష్ట్రంలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలకు మరింత ఆర్థిక మద్దతు అవసరమన్నారు. నూతనంగా ఏర్పడిన రాష్ట్రాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నప్పటికీ.. 2014-2023 మధ్య ప్రత్యేక ప్రయోజన సంస్థల (ఎస్‌పీవీ) ద్వారా తీసుకున్న అప్పుల భారం, వాటి చెల్లింపుల కారణంగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడి పెరిగిందంటూ కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. విద్య, వైద్యం, గ్రామీణ మౌలిక వసతులు, మానవ వనరుల అభివృద్ధి రంగాల్లో తెలంగాణ ప్రభుత్వం భారీ స్థాయిలో పెట్టుబడులు కొనసాగిస్తోందని నిర్మలా సీతారామన్ దృష్టికి భట్టి విక్రమార్క తీసుకెళ్లారు. 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్' ద్వారా రాష్ట్రంలోని విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్య అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. విద్యారంగ అభివృద్ధికి మొత్తం రూ.30,000 కోట్ల పెట్టుబడుల ప్రణాళిక రూపొందించిందని, దీనిలో రూ.21,000 కోట్లతో 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల క్యాంపస్‌ల నిర్మాణం, మరో రూ.9,000 కోట్లతో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు, సాంకేతిక విద్యాసంస్థలు, డిజిటల్ మౌలిక వసతుల అభివృద్ధి చేపడుతున్నట్లు భట్టి విక్రమార్క వివరించారు.

## విచారణకు సహకరించాలనే నా కుమారుడిని అప్పగించా:

మొదటిపేజీ తరువాయి
హైదరాబాద్: భాజపా లో ప్రతిఒక్కరూ సుశిక్షితులైన కార్యకర్తలేనని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. కమిట్‌మెంట్‌తో పనిచేసే పార్టీ కార్యకర్తను చివరి కోరిక ఏంటని అడిగితే.. చనిపోయిన తర్వాత భాజపా జెండా కప్పాలని కోరుకుంటారని చెప్పారు. తాను ఎలాంటి వాడినో కార్యకర్తలకు తెలుసన్నారు. హైదరాబాద్‌లో మీడియాతో సంజయ్ మాట్లాడారు.
బర్తరఫ్ చేయాలని ఇతర పార్టీల నేతలు డిమాండ్ చేస్తున్నారని ఓ మీడియా ప్రతినిధి ప్రశ్నించగా సంజయ్ స్పందిస్తూ.. "కేసీఆర్ పార్టీకి లోక్‌సభలో ఒక్క ఎంపీ లేరు. ఫామ్‌హౌస్‌లో కూర్చుని ఏదైనా చెబుతారు. ఆయన అవినీతి సామ్రాజ్యాన్ని కూకటివేళ్లతో కూల్చింది.. ఆ కుటుంబ పాలనను అంతం చేసింది మేమే. అందుకే మాపై అసత్య ఆరోపణలు చేస్తున్నారు. కేటీఆర్ ఫేక్ సోషల్ మీడియా ఫ్యాక్టరీ నడుపుతున్నారు. కన్నకొడుకును పోలీసులకు స్వయంగా అప్పగించిన సందర్భం ఏదైనా ఉందా? విచారణకు సహకరించాలనే నా కుమారుడిని అప్పగించా." అని బండి సంజయ్ అన్నారు.

## మెట్రోకు సూత్రప్రాయ అంగీకారానికి కేంద్రానికి అభ్యంతరం లేదు: కిషన్‌రెడ్డి

మొదటిపేజీ తరువాయి
దిల్లీ: కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌తో సమావేశమై హైదరాబాద్‌లో కొనసాగుతున్న వివిధ కీలక ప్రాజెక్టులపై చర్చించినట్లు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. మూసీనది పారిశుద్ధ్యానికి సంబంధించిన అంశంపై కీలక వివరాలను వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం అమృత్ 2.0 పథకంలో భాగంగా.. మూసీనదిలో కలుస్తున్న మురుగు నీటిని శుద్ధి చేసేందుకు మొత్తం 39 సీవేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లను మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టుల మొత్తం వ్యయం రూ.3,975 కోట్లని పేర్కొన్నారు."నగరంలో మౌలిక వసతులు, పారిశుద్ధ్యం, ప్రజారవాణాపై చర్చించాం. హైదరాబాద్ మెట్రో రెండో దశ డీపీఆర్ అందిన తర్వాత నిర్ణయం తీసుకుంటామని ఖట్టర్ చెప్పారు. మెట్రోకు సూత్రప్రాయ అంగీకారానికి కేంద్రానికి అభ్యంతరం లేదు. కేంద్ర, రాష్ట్రాలు చెరో సగం ఖర్చుతో ముందుకెళ్లేందుకు సిద్ధం. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 162 కిలోమీటర్ల మేర మెట్రో రెండోదశ విస్తరణకు ప్రతిపాదనలు సమర్పించిందని, దానిపై కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి తదుపరి చర్యలు చేపడుతుందని ఖట్టర్ చెప్పారు. ఇక 39 ఎస్‌టీపీల ద్వారా రోజుకు 972 మిలియన్ లీటర్ల మురుగు నీటిని శుద్ధి చేసే సామర్థ్యం ఉందన్నారు. హైదరాబాద్ నగర అభివృద్ధికి, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహకారం అందిస్తోందని మనోహర్ లాల్ ఖట్టర్ స్పష్టం చేశారు. వారికి హైదరాబాద్ ప్రజల తరపున ధన్యవాదాలు తెలియజేశా" అని కిషన్‌రెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

## 59 ఏళ్ల తర్వాత.. తమిళనాడు మంత్రివర్గంలో కాంగ్రెస్

తమిళనాడు రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకోనుంది. ముఖ్యమంత్రి విజయ్ నేతృత్వంలోని ప్రభుత్వంలో కాంగ్రెస్ భాగస్వామ్యం కానుంది. ఆ పార్టీకి చెందిన ఇద్దరు ఎమ్మెల్యేలు రాజేష్ కుమార్, పీ విశ్వనాథన్‌లు గురువారం మంత్రులుగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఇందుకు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆమోదం తెలిపినట్లు ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ వెల్లడించారు. 59 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత తమిళనాడు మంత్రివర్గంలో కాంగ్రెస్ చేరడం చరిత్రాత్మక ఘట్టమన్నారు.తమిళనాడులో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో (ూాంంవఎశ్రీఎ జుశ్రీవష్‌ఱశీఅం) డీఎంకే నేతృత్వంలోని కూటమి నుంచి పోటీ చేసిన కాంగ్రెస్.. ఐదు స్థానాల్లో విజయం సాధించింది. అయితే, ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన మెజార్టీ టీవీకేకు లభించకపోవడంతో.. తాము మద్దతు ఇస్తామని కాంగ్రెస్ ప్రకటించింది. డీఎంకే నుంచి బయటకు వచ్చి టీవీకే ప్రభుత్వానికి మద్దతు ఇచ్చింది.

## డ్రగ్స్ బాధితులకు డీ అడిక్షన్ సెంటర్లు

మొదటిపేజీ తరువాయి
ఈ సందర్భంగా సిం మాట్లాడుతూ... డిపోర్టమెంట్ లో ఎస్ ఐ నుంచి నాన్ క్యాడర్ ఐపీఎస్ వరకు ప్రమోషన్ తరవాత 2 ఏళ్ల పాటు ఇతర విభాగాల్లో పని చేయాలన్నారు. దీనిపైన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి,డీజీపీ అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలన్నారు. సైబర్ క్రైమ్ నియంత్రణ పైన అధ్యయనం చేసి సమగ్ర నివేదిక తయారు చేయాలని అన్నారు. ఫోరెన్సిక్ సెంటర్స్,డేటా సెంటర్లని పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పోలీస్ ట్రైనింగ్ లోనే సైబర్ క్రైమ్ విభాగం లో పని చేయడం కోసం సెలక్షన్ జరగాలని సూచించారు. అన్ని విభాగాలు,ఉన్నతాధికారుల మధ్య సమన్వయం బాగా పెరగాలన్నారు. స్కిల్స్ యూనివర్సిటీ లో సైబర్ క్రైమ్ పైన పోలీస్ విభాగం కోసం ప్రత్యేక కోర్స్ ఏర్పాటు చేయాలన్నారు. విజిలెన్స్ విభాగంలో సాంకేతికతను పెంచాలి.. ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే వారి పైన విజిలెన్స్ దృష్టి పెట్టాలి.. డేటా అనాలిస్ ఆధారంగా ఆర్గనైజ్ క్రైమ్ పైన విజిలెన్స్ విభాగం దృష్టి సారించాలి.. విజిలెన్స్ కు మరిన్ని అధికారాలు ఇచ్చే అంశం పైన అధ్యయనం చేయాలని అన్నారు. ప్రమాదం జరిగిన తర్వాత కాకుండా అగ్ని ప్రమాదాలు జరగకుండా ÷ర్ డిపా÷-టం÷-మెంట్ చర్యలు తీసుకోవాలి.. మునిసిపల్ డిపార్ట్‌మెంట్ ,హైడ్రాతో సమన్వయం చేసుకొని ÷ర్ డిపోర్టమెంట్ పైన జూన్ 15 లోగా సమగ్ర నివేదిక సిద్ధం చేయాలన్నారు. నాల ల మెయింటెన్స్ లో మెట్రో వాటర్ వర్క్స్ విభాగం తో సమన్వయం చేసుకోవాలి. మ్యాన్ హోల్స్ నిర్వహణ పైన పోలీస్, ట్రాఫిక్ పోలీస్,హైడ్రా,మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ విభాగాలతో సమన్వయం చేసుకోవాలి నగరంలో అడ్డగోలుగా ఫెక్సీ లు కడుతుంటే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు.పోలీస్ కమిషనర్ లు,జిహెచ్ ఎం సీ అధికారులు ఫెక్సీ లపైన కఠినంగా ఉండాలి.. నైట్ పెట్రోలింగ్ ను పెంచాలని అన్నారు.

## ప్రధానిపై రాహుల్ విమర్శలు..

మొదటిపేజీ తరువాయి
ప్రధాని నరేంద్ర మోదీ ఐరోపా దేశాల పర్యటనలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు చేశారు. ఆర్థిక సంక్షోభం వల్ల దేశ ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ప్రధాని మాత్రం ఇటలీలో చాక్లెట్లు పంచుతూ బిజీగా ఉన్నారని దుయ్యబట్టారు. ఇటువంటి చర్యలు నాయకత్వం అనిపించుకోవని..ఓ జిమ్మిక్కు మాత్రమేనని అన్నారు. ప్రధాని మోదీ పిలుపునిచ్చిన పొదుపు చర్యలను ఆయనే పాటించడం లేదని విమర్శించారు. పశ్చిమాసియా సంక్షోభం ఇలాగే కొనసాగితే దేశంలో గ్యాస్, ఎరువులు, ఇంధనాల సరఫరా పూర్తిగా ఆగిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. విదేశీ పర్యటనలో భాగంగా ఇటలీ వెళ్లిన మోదీ ఆ దేశ ప్రధాని మెలోనికి 'మెలోడి' చాక్లెట్లు ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రాహుల్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం.

పాక్ చేతిలో కీలుబొమ్మగా రాహుల్...

ప్రధానిపై రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను భాజపా అధికార ప్రతినిధి షెహజాద్ పూనావాలా తిప్పికొట్టారు. ఆయన చేసే వ్యాఖ్యల వెనుక పాక్ హస్తం ఉందని..అక్కడి నేతలు చెప్పినట్లుగా ఆయన మాట్లాడతారని విమర్శించారు. ప్రధానిని అగౌరవపరచడం అతనికి అలవాటుగా మారిపోయిందన్నారు.

## తెలుగు రాష్ట్రాల్లో భానుడి ప్రతాపం.. పిడుగురాళ్లలో 47.6, నిర్మల్‌లో 46.5 డిగ్రీలు

మొదటిపేజీ తరువాయి
తెలుగు రాష్ట్రాల్లో భానుడి ప్రతాపం.. పిడుగురాళ్లలో 47.6, నిర్మల్‌లో 46.5 డిగ్రీలు
తెలుగు రాష్ట్రాల్లో ఎండలు మండిపోతున్నాయి. భానుడు తన ప్రతాపం చూపిస్తున్నాడు. తెలంగాణలో 19 జిల్లాల్లో 46 డిగ్రీలకు పైగా, ఏపీలోని 11 జిల్లాల్లో 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అత్యధికంగా ఏపీలోని పిడుగురాళ్లలో 47.6, తెలంగాణలోని నిర్మల్‌లో 46.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైనట్లు అధికారులు తెలిపారు. ఏపీలోని కంకిపాడు (కృష్ణా), నందనమారెళ్ల (మార్కాపురం)లో 46.1 డిగ్రీలు, తణుకులో 46 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. తెలంగాణలోని హనుమకొండలో 46.4, జగిత్యాలలో 46.3, ఆదిలాబాద్‌లో 46.2 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్లు అధికారులు తెలిపారు. రానున్న నాలుగు రోజుల్లో ఎండల తీవ్రత మరింత పెరగనుందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది.

## 'చిన్ననాటి రోజులు గుర్తొచ్చాయ్'.. రోడ్డు పక్కన ఆగి తాటి ముంజలు తిని..

"కల్తీ లేదు.. కార్బైడ్ లేదు. పురుగు మందుల గోల లేదు. మా కుప్పం ప్రజల మనసుల్లాంటి స్వచ్ఛమైన, చల్లనైన తాటి ముంజలు రోడ్డు పక్క ఆగి తింటుంటే ఎంతో హాయిగా ఉంది. మన గ్రామీణ ఆహార ఉత్పత్తులకు మించింది ఏముంటుంది!"అని చంద్రబాబు పేర్కొన్నారు. "తాజా తాటి ముంజలను రుచి చూశాం. చిన్ననాటి రోజులు గుర్తొచ్చాయ్. కల్లుగీత కార్మికులతో కాసేపు మాట్లాడి వారి వృత్తి సమస్యలు, కుటుంబ పరిస్థితులను చంద్రబాబు అడిగి తెలుసుకున్నారు" అని భువనేశ్వరి తెలిపారు.

## మత్స్యకారులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం:



మొదటిపేజీ తరువాయి
గత ప్రభుత్వం రూ.10 వేలు మాత్రమే ఇవ్వగా, కూటమి ప్రభుత్వం రెట్టింపు చేసి రూ.20వేలు ఇస్తోందన్నారు. ఈ పథకం కోసం ప్రభుత్వం మొత్తం రూ.262 కోట్లు వ్యయం చేస్తోందని... 1.30 లక్షల మంది మత్స్యకారులకు లబ్ధి జరుగుతోందని తెలిపారు. తాను ప్రాతినిథ్యం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గంలో 6,897 మంది లబ్ధిదారులకు రూ.13.79 కోట్లు అందిస్తున్నట్లు చెప్పారు. మత్స్యకారుల వలసలను తగ్గించి, తీరప్రాంతాల్లో వారికి మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు చెప్పారు. కాకినాడ జిల్లాలోని 119 కిలోమీటర్ల కోస్తా తీరం పరిధిలో ఉన్న 23 ల్యాండింగ్ సెంటర్లు, 51 మత్స్యకార గ్రామాల ప్రజలకు కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన పథకాలు ఆసరాగా నిలుస్తున్నాయని తెలిపారు.

## ఆలయ కోనేరులో పడి ముగ్గురు చిన్నారుల మృతి

మొదటిపేజీ తరువాయి
కుటుంబసభ్యులతో కలిసి వచ్చిన చిన్నారులు.. వారు మొక్కు తీర్చుకున్న సమయంలో కోనేరులో ఆడుతూ ప్రమాదవశాత్తు పడిపోయారు.

నదిలో స్నానానికి వెళ్లి ఇద్దరు గల్లంతు

మరోవైపు ఏపీలోని శ్రీకాకుళం జిల్లా పరిధిలోని నాగావళి నదిలో స్నానానికి వెళ్లి ఇద్దరు బాలురు గల్లంతయ్యారు. పెద్దగనగళ్లవానిపేట వద్ద ఈ ఘటన చోటు చేసుకుంది. శ్రీకాకుళం గుడివీధికి చెందిన ముగ్గురు పదోతరగతి విద్యార్థులు స్నానానికి వెళ్లారు. వీరిలో సాయితారక్ (15), లీలా కృష్ణ (15) గల్లంతు కాగా.. మణికంఠ క్షేమంగా బయటపడ్డాడు.

# నంది కమాన్ చౌరస్తా వద్ద రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు

**- అర్బన్ మండల అధ్యక్షుడు వంగ పర్శరాము గౌడ్ ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకల కార్యక్రమం**
**- ఐటీ విప్లవం, 18 ఏళ్లకే ఓటు హక్కు రాజీవ్ గాంధీ దూరదృష్టికి నిదర్శనం: వంగ పర్శరాము గౌడ్, పిల్లి కనకయ్య**

వేములవాడ, మే 21, మేకార్తి దినపత్రిక ప్రతినిధి :



భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా వేములవాడ అర్బన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయనకు ఘనంగా నివాళు లర్పించారు. వేములవాడ అర్బన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వంగ పర్శరాము గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక నంది కమాన్ చౌరస్తా వద్ద రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వంగ పర్శరాము గౌడ్ మాట్లాడుతూ.. దేశ సాంకేతిక, సామాజిక రంగాల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చిన మహోన్నత నాయకుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు. దేశ ప్రగతి కోసం ఆయన చేసిన త్యాగాలు వృధా పోనివ్వబోమని స్పష్టం చేశారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పిల్లి కనకయ్య మాట్లాడుతూ.. భారతదేశాన్ని ఆధునిక ప్రపంచం వైపు నడిపించడంలో రాజీవ్ గాంధీ పోషించిన పాత్ర చారిత్రాత్మకమైనదన్నారు. భారతదేశంలో నేడు మనం చూస్తున్న సమాచార సాంకేతిక (ఐటి) రంగ వృద్ధికి, టెలికాం విప్లవానికి రాజీవ్ గాంధీ అప్పట్లోనే పునాది వేశారు. దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందనే నమ్మకంతో ఓటు హక్కు వయస్సును 21 సంవత్సరాల నుండి 18 సంవత్సరాలకు తగ్గించి దేశ రాజకీయాల్లో యువతకు పెద్దపీట వేశారు. అధికార వికేంద్రీకరణ ద్వారా గ్రామీణ ప్రాంతాలు స్వయం సమృద్ధి సాధించాలనే లక్ష్యంతో పంచాయతీ రాజ్ వ్యవస్థ బలోపేతానికి ఆయన ఎనలేని కృషి చేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు నాణ్యమైన, ఉచిత వసతితో కూడిన విద్యను అందించడం కోసం దేశవ్యాప్తంగా జవహర్ నవోదయ విద్యాలయాలను ఏర్పాటు చేసిన ఘనత ఆయనదేనని నాయకులు కొనియాడారు. దేశంలో అంతర్గత భద్రత, శాంతిని పెంపొందించడానికి అస్సాం, మిజోరాం, పంజాబ్ ప్రాంతాలలో చారిత్రాత్మక శాంతి ఒప్పందాలను కుదుర్చుకున్నారని గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని రాజీవ్ గాంధీకి నివాళులు అర్పించారు.

# రైతుల ముంగిట్లో శాస్త్రవేత్తలు



మేకార్తి దినపత్రిక మే 21 గంభీరావుపేట మండల రిపోర్టర్

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం ముస్తా పానగర్ గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ బండ సుకన్య దేవయ్య ఉప సర్పంచ్ శివందిదేవేందర్ ఉస్మానియా యూనివర్సిటీ శాస్త్రవేత్త డాక్టర్ సాయికుమార్ ఏవో సల్లావుద్దీన్ ఏఈఓ సాయి తేజ గార్లు పాల్గొని రైతులకు పంట మార్పిడి మరియు నూతన వ్యవసాయ పరిజ్ఞానంఆయిల్ ఫామ్ తోటల సాగు మరియు సబ్సిడీ లోన్ల గురించి వివరించడం జరిగినది అలాగే రైతులు గడ్డిని తగల పెట్టడం వలన భూమికి మేలు చేసే బ్యాక్టీరియా చనిపోతుంది కావున తగలబెట్టకూడదని చెప్పడం జరిగినది యూరియా వాడకం తగ్గించడం గురించి కూడా చెప్పడం జరిగింది కార్యక్రమంలో గ్రామ రైతులు దోమకొండ హన్మయ సుద్దాల సత్తయ్య చిలుక అంజయ్య కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ప్రసాదరావు బిజెపి పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కే దేవేందర్ బిజెపి మండల నాయకులు కొండ దేవయ్య మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయం : మహాదేవుని శ్రీనివాస్

మేకార్తి దినపత్రిక మే 21 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



భారతరత్న మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ గారి 35 వ వర్ధంతి సందర్భంగా కొమురవెల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్ రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూల మాల వేసిన అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు నివాళు లు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్ మాట్లాడుతూ..దేశ యువతకు ఆధునిక భారత నిర్మాణ దిశగా మార్గదర్శకుడిగా రాజీవ్ గాంధీ నిలిచారని తెలిపారు. దేశంలో కంప్యూటర్ విప్లవం, టెలికాం రంగ అభివృద్ధికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు.గ్రామీణాభివృద్ధి, యువత సాధికారత, పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతానికి రాజీవ్ గాంధీ విశేష కృషి చేశారని కొనియాడారు.దేశ సమగ్రాభివృద్ధి కోసం రాజీవ్ గాంధీ గారు కలలు కన్న భారతాన్ని నిర్మించడం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త బాధ్యత అని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ప్రజాసేవలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గురువన్న పేట సర్పంచ్ బుడిగె జహంగీర్ గౌడ్ , పోసాన్ పల్లి సర్పంచ్ జగ్రిపోతుల నర్సింలు, అయినా పూర్ సర్పంచ్ ఏర్పుల కళ్యాణి కృష్ణ, నాయకులు మల్లం బాలయ్య, గొల్లపల్లి కనకయ్య, స్వాములపల్లి రమేష్, బొచ్చు ఎల్లయ్య, బుడిగే అశోక్, గంగుల ఐలయ్య, నరెడ్ల బాల్రెడ్డి , ఈగ కనకరాజు, బత్తిని ఉంగరాల నర్సింలు, ఉప్పల వంశీకృష్ణ, ఏర్పుల రాజు, సార్ల కోల్ బాయ్ కనకయ్య, మల్లం శేఖర్, దండు నర్సింలు , పొన్నం సతీష్, రుద్రారం సిద్దులు, మాచర్ల యాదగిరి , లకడబోయిన నర్సింలు, చింతల పరశు రాములు, గుండా మహేష్, ఎలిశెట్టి కిరణ్, చింతల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ రూరల్ మండలం లో డ్రగ్స్,గంజాయి నిర్మూలనకు ప్రత్యేక తనిఖీలు.

**- వేములవాడ రూరల్ మండల పరిధిలోని గ్రామాలలో కిరాణా, పాన్ షాప్స్,బస్టాండ్ ప్రాంతాలలో నార్కోటిక్ జాగిలంతో తనిఖీలు నిర్వహణ.**
**- మత్తు పదార్థాల విక్రయాలు,రవాణాపై కఠిన చర్యలు తప్పవు- ఎస్ ఐ వెంకట్రాజం.**

వేములవాడ ఆర్ సి, మే 21, మేకార్తి దినపత్రిక ప్రతినిధి



వేములవాడ రూరల్ మండలం లోని గ్రామాలలో కిరాణా, పాన్ షాప్స్,బస్టాండ్ పరిసర ప్రాంతాలలో డ్రగ్స్, గంజాయి అక్రమ రవాణా మరియు విక్రయాలను అరికట్టేందుకు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఈరోజు పోలీసు అధికారులు నార్కోటిక్ డాగ్ సహాయంతో ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు, బ్యాగులను క్షుణ్ణంగా తనిఖీ చేసి ప్రజలకు అవగాహన కల్పించారు.జిల్లాలో మత్తు పదార్థాల నిర్మూలనకు పోలీసులు నిరంతరం ప్రత్యేక చర్యలు చేపడుతున్నారని, గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాల విక్రయాలు, వినియోగంపై సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు.ప్రజల సహకారంతోనే మత్తు పదార్థాల నిర్మూలన, భద్రతా చర్యలు మరింత సమర్థవంతంగా కొనసాగుతాయని వేములవాడ రూరల్ ఎస్ ఐ వెంకట్రాజం పేర్కొన్నారు.

# 90 నిమిషాలలోనే దొంగతనం చేసిన నిందితుడిని పట్టుకున్న సిసిఎస్ మరియు హుస్నాబాద్ పోలీసులు.

మేకార్తి దినపత్రిక మే 21. సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

హుస్నాబాద్ పోలీసుల కథనం ప్రకారం... నిందితుడైన అల్లెపు కృష్ణ అనే వ్యక్తి అయిలేని లక్ష్మీ (76) ని సమీపించి, ఆమెకు నెలకు రూ. 4,000 పెన్షన్ ఇప్పిస్తానని నమ్మించాడు. గాయత్రి బ్యాంకులో లైన్లో ఎంతమంది ఉన్నారో చూసి వస్తానని చెప్పి బ్యాంక్ వద్దకు వెళ్లి వచ్చి బ్యాంకులో వేరే వ్యక్తికి ఫోటో గురించి పుస్తెలతాడు కావాలి నువ్వు ఇస్తే ఫోటో దిగిన తర్వాత తెచ్చి ఇస్తానని చెబుతూ ఫిర్యాదురాలు అయిలేని లక్ష్మీ(76) మెడలో నుంచి దాదాపు రెండున్నర తులాల బంగారు చైన్ తీసుకొని పరారయ్యాడు. బాధితురాలి సమాచారం మేరకు హుస్నాబాద్ పోలీసులు వెంటనే అప్రమత్తమయ్యారు. ఘటన స్థలానికి స్థానిక ఎస్ఐ లక్ష్మారెడ్డి, కానిస్టేబుల్ నరేష్ చేరుకొని సీసీటీవీ ఫుటేజ్ ఇమేజ్ ను గుర్తించారు. వెంటనే సీసీఎస్ ఇన్స్పెక్టర్ పెండ్యాల దేవేందర్ మరియు వారి బృందం రంగంలోకి దిగి నేర స్థలములో ఉన్న జజ ఫుటేజ్ ను విశ్లేసిశీచి, కేవలం ఒకటిన్నర గంటల వ్యవధిలోనే హుస్నాబాద్ బస్టాండ్ వద్ద నిందితుడైన అల్లెపు కృష్ణను సీసీఎస్ పోలీసులు విజయవంతంగా అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసును ఏసీపి , హుస్నాబాద్ ఎస్. సదానందము పర్యవేక్షణలో అత్యంత వేగంగా ఛేదించి, నిందితుడిని పట్టుకున్న, సీసీఎస్ ఇన్స్పెక్టర్లు పెండ్యాల దేవేందర్, రవీందర్, సిసిఎస్ యస్ఐ తిరుపతి, హుస్నాబాద్ ఎస్సై లక్ష్మారెడ్డి, హెడ్



కానిస్టేబుల్ యాదగిరి, నగేష్ మరియు హుస్నాబాద్ కానిస్టేబుల్ నరేష్ ను, సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్, ఐపీఎస్ అభినందించారు. దీనిని బట్టి జజ కెమెరాల ప్రాముఖ్యత ఎంతో ఉన్నదని అర్దమవు తున్నది. కావున ప్రజలశీదరు జజ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడములో బాగాస్వామ్యము కావాలనెనని ఏసిపి సదానందం కోరుడమైనది.

# ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు

మేకార్తి దినపత్రిక మే 21 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలను మద్దూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు ముస్త్యాల మనోహర్ ఆధ్వర్యంలో భువనగిరి పార్లమెంటు యూత్ కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి మారెళ్ళ భాస్కర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జక్కిరెడ్డి సుదర్శన్ రెడ్డి లతో కలిసి వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు సుందరగిరి సత్యనారాయణ ఇట్టబోయిన కనకచంద్రం రేబర్తి గ్రామ వార్డ్ మెంబర్ ఎర్ర బచ్చల శ్రీకాంత్ వల్లంపట్ల గ్రామ వార్డ్ మెంబర్లు నల్లగోప్పుల రాజు గౌడ్ మల్లిగారి రంజిత్ గుండెగొని రాకేష్ గౌడ్. మాజీ సర్పంచ్ రామడుగు బాలరాజు నాయకులు దాసరి పద్మా రెడ్డి నిరటి కిషోర్ కోడిపల్లి సురేష్ చిలక రాంబాబు బూరుగు రాజు బోయిని రాంబాబు రాచకొండ సాయిలు శ్రీశైలం బచ్చల శ్రీనివాస్ ఎండి మౌలానా గ్రామ యూత్ ప్రెసిడెంట్ ఆలేటి సురేష్, బొడ్డు బాబు కొత్త దినేష్ బొడ్డు ప్రదీప్ గంధమల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మరణించిన హోమ్ గార్డ్ దేవయ్య కుటుంబానికి 30,00,000/-ఇన్సూరెన్స్ చెక్ అందజేత.

మేకార్తి దినపత్రిక మే 21 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి



జిల్లా పోలీస్ కార్యాలయంలోని డిసిర్బీలో విధులు నిర్వహిస్తూ రోడ్డు ప్రమాదంలో మరణించిన హోమ్ గార్డ్ దేవయ్య యాక్సిస్ బ్యాంక్ లో సాలరీ అకౌంట్ ఉన్నందున యాక్సిడెంటల్ డెత్ కింద మంజూరు కాబడిన 30 లక్షల ఇన్సూరెన్స్ చెక్ యాక్సిస్ బ్యాంక్ యాజమాన్యం జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే గారి చేతుల మీదుగాదేవయ్య కుటుంబ సభ్యులకు ఈరోజు అందజేయడం జరిగింది.ఈసందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ....విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేసిన హోమ్ గార్డ్ దేవయ్య మరణం పోలీస్ శాఖకు తీరని లోటని,దేవయ్య కుటుంబ సభ్యులకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.పోలీస్ సిబ్బంది,హోమ్ గార్డులు తమ విధులను నిర్వర్తించే సమయంలో భద్రతా చర్యలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈకార్యక్రమంలో డిఎస్పీ లో నాగేంద్రచారి, వెంకటేశ్వర్లు, ఆర్.ఐ రమేష్, యాక్సిస్ బ్యాంక్ యాజమాన్యం, దేవయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# గంభీరావుపేట మండల కేంద్రంలో ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి

- రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయం
- మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అమిద్. ఆధ్వర్యంలో

మేకార్తి దినపత్రిక మే 21 గంభీరావుపేట మండల రిపోర్టర్

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని గురువారం.గాంధీ చౌక్ వద్ద మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్ ఆధ్వర్యంలో భారతదేశ మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ గారి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల ద్వారా నివాళులర్పించి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు మరియు బ్రెడ్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు మాట్లాడుతూ నేటి ఐటీ ఇండస్ట్రీ ఇంత అభివృద్ధి చెందిందంటే నాడు స్వర్గీయ రాజీవ్ గాంధీ గారు వేసిన బీజమని పారిశ్రామిక విప్లవంతో భారతదేశాన్ని అభివృద్ధి



పరచడంలో రాజీవ్ గాంధీ గారి పాత్ర మరువలేనిదని దేశంలో అనేక ఐఐటి కాలేజీలు ప్రభుత్వ ఆసుపత్రులు విమానాశ్రయాలు రైల్వేస్టేషన్ల వయోజనులకు 18 సంవత్సరాల కె ఓటు హక్కును కల్పించిన ఘనత రాజీవ్ గాంధీ గారికి దక్కుతుందని వారి జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని ఈ దేశంలో దేశం కోసం త్యాగం చేసిన కుటుంబం ఏదైనా ఉంది అంటే అది కేవలం ఇందిరాగాంధీ కుటుంబమేనని అటువంటి నాయకులను ఈరోజు బిజెపి ప్రభుత్వం విస్మరించడానికి ఎన్ని ప్రయత్నాలు చేసినా వారు ఈ దేశానికి చేసిన సేవలను తీసివేయలేరని రానున్న రోజులో ఈ దేశాన్ని కాపాడుకోవాలంటే రాజీవ్ గాంధీ గారి వారసుడైన రాహుల్ గాంధీ గారికి ప్రధాని చేయడమే ఈ దేశానికి శ్రీరామరక్ష అని రాహుల్ గాంధీ గారిని ప్రదాని చేయడమే కాంగ్రెస్ పార్టీ నాయకుల కార్యకర్తల లక్ష్యమని తెలిపారు దేశాన్ని అభివృద్ధి పరచాలంటే కేవలం రాహుల్ గాంధీ గారికి సాధ్యమని తెలిపారు ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పరుష హనుమాన్లు ఓరుగంటి నర్సింలు గంగి స్వామి లింగాపూర్ ఉపసర్పంచ్ రామచంద్రారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కోటలింగం ఆజం ఎడబడిన ప్రభాకర్ రాజనర్సు మేడ భాస్కర్ అక్కపల్లి రాజా నరసింహారెడ్డి రాజబోయిన లచ్చయ్య అక్క పెల్లి బాలయ్య నాంపల్లి మల్యాల రాజు వీర్ ముద్రతుల్లా హుసేని నరేష్ నిశాంత్ టేకుమల్ల ప్రవీణ్ పాల్గొన్నారు

# సాయి రూప చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నప్రసాదం వాటర్ బాటిల్స్ పంపిణీ కార్యక్రమం

వేములవాడ, మే 21, మేకార్తి దినపత్రిక ప్రతినిధి :





వేములవాడ పట్టణంలోని రాజన్న ఆలయ ఆలయ ఆవరణంలో సాయి రూప చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం రోజు న అన్నప్రసాదం మరియు వాటర్ బాటిల్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ట్రస్ట్ నిర్వాహకులు పిల్లీ బాబురావు మాట్లాడుతూ నాగుల మనీషా పవన్ గౌడ్ దంపతుల పేరుమీద యాచకులకు అన్నప్రసాదం మరియు వాటర్ బాటిల్స్ పంపిణీ చేసినట్లు తెలిపారు. సేవా కార్యక్రమానికి సహకరించిన ప్రతి దాతకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.నాగుల మనీషా పవన్ గౌడ్ దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కోశాధికారి దూలం భూమేష్ గౌడ్, ఎద్దండి రాజు, మల్కాపురం ప్రశాంత్ గౌడ్, నందగిరి సత్యం గౌడ్, వేముల సతీష్,వాసాల హరిప్రసాద్,గోటి నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేద్దాం



చందుర్థి, మే 21, మేకార్తి దినపత్రిక ప్రతినిధి :

ప్రాథమిక పాఠశాల సనుగుల పరిదిలోని అంగన్‌వాడి కేంద్రాల ఆద్వర్యంలో నిర్వహించిన బడిబాట కార్యక్రమానికి మంచి స్పందన లభించింది ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి నివేదికలో ప్రభుత్వ పాఠశాలల పట్ల వాటి బలోపేతానికి తీసుకున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకు వెలుతున్న సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కటుకూరి ముఖేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ ప్రజలు నాయకులు పాల్గొని విద్యాభివృద్ధి చేయాలని అన్నారు ప్రభుత్వం కల్పించే ఉచిత పుస్తకాలు, ఉచిత యూనిఫాం, ఉచిత నోటు పుస్తకాలతో పాటుగా మధ్యాహ్నం భోజనం లాంటి పథకాలను వినియోగించుకోవాలని అన్నారు నాణ్యమైన విద్య అనుభవం కలిగిన ఉపాధ్యాయులతోనే సాధ్యమని కావున ప్రభుత్వ బడులలో మీ పిల్లల్ని చేర్పించాలని అన్నరు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మేకల పద్మ, అంగన్‌వాడి ఉపాధ్యాయురాలు అయేషా సర్పంచ్ బొడిగె లావణ్యాఅనిల్, ఉప సర్పంచ్ శెనిగరపు స్వామి, నాయకులు పాల్గొన్నారు

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చల్మెడ



మేకార్తి దినపత్రిక మే ప్రతినిధి

కథలాపూర్ మండల కలికోట గ్రామంలో మునిగంటి దేవరాజం ఇటీవల గుండెపోటుతో, పంది నర్సయ్య తండ్రి నర్సయ్య ( బోడయ్య) ఇటీవల అనారోగ్యంతో, మునిగంటి దేవయ్య తల్లి రామవ్వ వడదెబ్బకు మృతి చెందగా బాధిత కుటుంబాలను బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు.పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. వారి వెంట మండల నాయకులు రవికుమార్, సర్పంచు రమేష్, నాయకులు గంగం గంగారెడ్డి, బొమ్మ రాజేశం, మునిగంటి గంగారామ్, గదనవేని మల్లేష్, లావుద్య రాజ్యానాయక్, కాటి గంగారెడ్డి, కోడిపల్లి లక్ష్మణ్, అంబటి గణేష్, జోగాపురం భూమయ్య, గదగానీ హరీష్ తదితరులు ఉన్నారు.

# హన్మకొండలో బిఆర్ఎస్ వ్యూహాత్మక సమావేశం.

- వడ్ల, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల దుస్థితిపై మండిపడ్డ ఎమ్మెల్యే పల్లా.
- కొనుగోలు కేంద్రాల్లో పేరుకుపోయిన ధాన్యాన్ని వెంటనే ఎత్తాలి.
- ప్రభుత్వం రైతాంగాన్ని కాపాడాలి.
- బిఆర్ఎస్ సభ్యత్వ నమోదుకు సిద్ధం కావాలి.
- ఎస్ఐఆర్ ద్వారా అర్హుల ఓట్లు తొలగిపోకూడదు.
- జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి.

మేకార్తి దినపత్రిక మే 21 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

హన్మకొండ జిల్లాలో గురువారం జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి నివాసంలో ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన బిఆర్ఎస్ ముఖ్య నాయకుల వ్యూహాత్మక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హన్మకొండ, వరంగల్, జనగామ జిల్లాలకు చెందిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ ఎమ్మెల్యే లు దాస్యం వినయ్ భాస్కర్, నన్నెపునేని నరేందర్, ఆరూరి రమేష్, పెద్ది సుదర్శన్ రెడ్డి, తాటికొండ రాజయ్య, నియోజక వర్గ ఇన్‌చార్జీలు, పార్టీ ముఖ్య నాయకులు హాజరై వరి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల దుస్థితి, ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, జిల్లా పార్టీ కార్యాచరణపై విస్తృతంగా చర్చిం చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లా డుతూ రాష్ట్రంలో రైతుల పరిస్థితి అత్యంత దారుణంగా మారిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వడ్లు, మొక్కజొన్నలు కొనుగోలు కేంద్రాల్లో పేరుకుపోయాయని తెలిపారు. ఎక్కడ



చూసినా బస్తాల కొరత ఉందని, కొనుగోలు ప్రక్రియ సక్రమంగా జరగడం లేదని విమర్శించారు. ఇప్పటికే లిఫ్ట్ చేసిన ధాన్యాన్ని కూడా అన్‌లోడ్ చేయకుండా నిల్వ ఉంచుతున్నారని అన్నారు. ధాన్యం దించేందుకు కూలీల సమస్య తీవ్రంగా ఉందని, రాష్ట్రంలోని అన్ని ఐకేపీ కేంద్రాల్లో ఇదే పరిస్థితి కనిపిస్తోందని పేర్కొన్నారు.కోటి మెట్రిక్ టన్నులు కొనుగోలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ ఇప్పటివరకు 25 శాతం కూడా కొనుగోలు చేయలేదని విమర్శించారు. రైతులు పండించిన పంట కొనుగోలు కాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఒకవైపు వడదెబ్బలు, మరోవైపు గుండెపోటులతో రైతులు ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే అత్యవసర చర్యలు తీసుకుని ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు.ఇటీవల బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిర్వహించిన రైతు సభతో ప్రభుత్వంలో కొంత కదలిక వచ్చిందని పల్లా గారు గుర్తు చేశారు. ఆ సభ తర్వాత అధికారులు, పాలకుల్లో కొంత హడావుడి కనిపిం చిందన్నారు. కానీ అనంతరం పరిస్థితి మళ్లీ మొదటికే వచ్చిందని విమర్శించారు. ప్రస్తుతం ఎక్కడ గొంగళి అక్కడే అన్నట్టుగా ఐకేపీ కేంద్రాల్లో సమస్యలు అలాగే కొనసాగుతున్నాయని అన్నారు. రైతుల సంక్షేమంపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని మండిపడ్డారు.రైతుల ధాన్యం చివరి గింజ కొనుగోలు చేసే వరకు బిఆర్ఎస్ పార్టీ పోరాటం ఆగదని పల్లా స్పష్టం చేశారు. రైతులకు పూర్తి న్యాయం జరిగే వరకు ఉద్యమాలు కొనసాగిస్తామని హెచ్చరించారు.రాష్ట్రవ్యాప్తంగా బిఆర్ఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతి కార్యకర్త బాధ్యతగా తీసుకోవాలని పల్లా గారు పేర్కొన్నారు. ప్రతి బూత్‌లో ఇద్దరిని గుర్తించి వారికి సభ్యత్వ నమోదు ప్రక్రియపై శిక్షణ ఇస్తామని తెలిపారు. కేంద్రం జూన్ 25 నుంచి చేపట్టనున్న ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమంపై బిఆర్ఎస్ నేతలు, కార్యక ర్తలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎట్టిపరిస్థితుల్లో అర్హుల ఓట్లు తొలగిపోకూడదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ ప్రక్రియ డిజిటల్ విధానంలో జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం నిర్వహణ కోసం ప్రతి బూత్‌లో ఇద్దరిని గుర్తించడం జరుగుతుందని, వారికి జూన్ మొదటి వారంలో శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తామని చెప్పారు.

# వేములవాడ అర్బన్ మండల స్థాయి వరకు అన్నపూర్ణ స్వచ్ఛంద సేవ సంస్థ సేవలు

మేకార్తి దినపత్రిక మే 21రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

అన్నపూర్ణ స్వచ్ఛంద సేవా సంస్థ తరపున నిర్వహిస్తుఎన్న ప్రస్తుత సేవలను మరింత పెంచేందుకు ట్రస్ట్ నిర్వహకులు నిర్ణయం తీసుకున్నారు ఇన్ని రోజులు వేములవాడ పట్టణ పరిధి వరకే ఉండే అంతక్రియల అనంతరం వారి కుటుంబ సభ్యులకు ఉచితంగా భోజనం పంపిణి కార్యక్రమాన్ని వేములవాడ అర్బన్ మండల పరిధి వరకు కొనసాగించాలని నిర్ణయం తీసుకున్నారు వేములవాడ పట్టణ మరియు అర్బన్ మండల పరిధిలో దురదృష్ట వాసత్తు ఎవరైనా మరణించినట్టాయితే వారి కుటుంబ సభ్యులు గాని స్థానికులు గాని ట్రస్ట్ కు సంబందించిన ఫోన్ 8919376459, 9032933350, నెంబర్లకు సమాచారం అందివ్వగానే సకాలంలో వారి కుటుంబ సభ్యులకు భోజనం తయారు చేసి పెట్టడం



జరుగుతుందని ట్రస్ట్ చైర్ పర్సన్ మరియు కమిటీ సభ్యులు నిర్ణయం తీసుకున్నారు, అన్నపూర్ణ స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా వీరు చేస్తున్న వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఆవరణలో ప్రతిరోజు అన్నదానం అలాగే ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్నులు పంపిణీ కార్యక్రమం మరియు అంత్యక్రియల అనంతరం మరణించిన వ్యక్తి కుటుంబ సభ్యులకు సకాలంలో ఉచితంగా భోజనం లాంటి కార్యక్రమాలు చేస్తున్న ట్రస్ట్ నిర్వాహకులకు వేములవాడ పట్టణ మరియు అర్బన్ మండల ప్రముఖులు ప్రజలు అభినందనలు తెలుపుతున్నారు,అనంతరం ట్రస్ట్ నిర్వాహకులు తోట లహరి మాట్లాడుతూ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆశీస్సులతో గత కొన్ని సంవత్సరాల నుండి దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం నోట్ బుక్స్ పెన్నులు పంపిణీ పేదలకు వైద్య పరంగా సాయం లాంటి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అలాగే పేదలకు సహాయం చేయాలన్న ఆలోచన ఎవరికైనా ఉన్నటైతే వారు ట్రస్ట్ ఫోన్ నెంబర్లను సంప్రదిస్తే మానవ దృక్పథంతో మీరు చేయాలనుకున్న సేవల గురించి వారు వివరిస్తారని ట్రస్టు నిర్వాహకులు తోట లహరి అన్నారు,

# పేద ప్రజల కోసం తపించిన మంచి మనిషి శాంతి ప్రకాష్ శుక్లా గారి

**- ఉమ్మడి కరీంనగర్ జిల్లా జనవైజ్ఞాన వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు రామరాజు**
**- శాంతి ప్రకాష్ శుక్ల గారి ఆశయాల సాధన కోసం నేటి యువతరం , ప్రజానీకం ముందుకు కదలాలి**
**- సిపిఎం జిల్లా కార్యదర్శి మూషం రమేష్**

మేకార్తి దినపత్రిక మే 21 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి



స్వాతంత్ర సమరయోధులు , తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట నాయకులు , సిరిసిల్ల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్.. అమృత్ లాల్ శుక్లా గారి తనయుడు ప్రముఖ న్యాయవాది , సమాజ సేవకులు , కమ్యూనిస్టు శ్రేయోభిలాషి శాంతి ప్రకాష్ శుక్లా ఈనెల 7 వ. తేదీన అనారోగ్యంతో మరణించారు ఈరోజు వారి దినకర్మ సందర్భంగా సిరిసిల్ల పట్టణంలోని కోర్టు ఎదురుగా ఉన్న వారి ఇంటి వద్ద ఆయన సంస్మరణ సభను వారి కుటుంబ సభ్యులు , మిత్రులు , శ్రేయోభిలాషుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఇట్టి సంస్మరణ సభకు సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ అధ్యక్షత వహించారు సభ ప్రారంభానికి ముందు శాంతి ప్రకాష్ శుక్ల గారి చిత్రపటానికి శుక్లా గారి కుటుంబ సభ్యులతో పాటుగా సభకు హాజరైన వారందరూ ఘనంగా నివాళులు అర్పించి రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. సంస్మరణ సభను ఉద్దేశించి జన విజ్ఞాన వేదిక ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యవస్థాపన అధ్యక్షులు రామరాజు , సిపిఎం జిల్లా కార్యదర్శి మూషం రమేష్ , సిరిసిల్ల సాహితీ సమితి అధ్యక్షులు జనపాల శంకరయ్య , ప్రధాన కార్యదర్శి వెంగళ లక్ష్మణ్ , భూపతి నగర్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గీత , సీనియర్ పాత్రికేయులు మరియు శుక్ల గారి కుటుంబానికి సన్నిహితులైన మచ్చ ఆనంద్ , తడుక విశ్వనాథం , జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ సభ్యులు సంపత్ రమేష్ , బిఎస్ఎన్ఎల్ శ్రీనివాస్ తో పాటు మరి కొంతమంది వక్తలు మాట్లాడుతూ శాంతి ప్రకాష్ శుక్లా గారు సమాజానికి చేసినటువంటి సేవలను గుర్తు చేస్తూ వారితో ఉన్నటువంటి అనుబంధాన్ని తెలియజేయడం జరిగింది శాంతి ప్రకాష్ శుక్ల గారి ఆశయాలను సాధించే దిశగా ప్రజలందరూ ముందుకు కదలాలని పిలుపునిచ్చారు. సభలో శాంతి ప్రకాష్ శుక్ల గత 40 సంవత్సరాలుగా పాల్గొనటువంటి కార్యక్రమాలు , చేసినటువంటి సేవలకు సంబంధించి సేకరించినటువంటి ఫోటోలను , వీడియోలను ఎల్ఈడి స్క్రీన్ ద్వారా అందరి ముందు ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమాలలో సిపిఎం పార్టీ నాయకులు , కార్యకర్తలు పలు సంఘాల నాయకులు , కార్యకర్తలు , శుక్ల కుటుంబ సన్నిహితులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను కలిసి న బిసి రాష్ట్ర నాయకులు

మేకర్ దినపత్రిక నిజామాబాద్ జిల్లా ఇన్చార్జ్ కే. నగేష్



ఈరోజు ఉదయం రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మాత్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ గౌడ్ గారిని మినిస్టర్ క్వార్టర్స్ లో రోడ్ నెంబర్ 12 బంజారాహిల్స్ లో కలవడం జరిగింది జూన్2వ తేదీన ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయాలని మరియు టికెట్ కొనుగోలు బాధ్యత ప్యాసింజర్ పై ఉంచాలని మరియు బీసీ ఉద్యోగులకు సంబంధించిన సీతారాంశాలతో కూడుకున్న విజ్ఞాన పత్రము ఇవ్వడం జరిగినది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు శ్రీ జాజుల శ్రీనివాస్ గౌడ్ గారు+టా=ఎజ దీజ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జు. నిరంజన్ మరియు జోనల్ కమిటీ సభ్యులు రీజినల్ కమిటీ సభ్యులు మరియు డిపో కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగినది

# ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు

**- జనగామ జిల్లా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం.**

మేకార్తి దినపత్రిక మే 21 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జనగామ నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి నాయకత్వంలో ఘనంగా మాజీ ప్రధాని , భారత రత్నా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్ర పటానికి జనగామ కాంగ్రెస్ పార్టీ నేతలతో కలిసి జనగామ మున్సిపల్ చైర్ పర్సన్ కడకంచి బాలమణి మరియు జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కొత్త కరుణాకర్ రెడ్డి,జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు బడికే ఇందిరా కృష్ణ స్వామి,కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు నారాయణ రెడ్డి సేవాదళ్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, ముస్లిం మైనారిటీ అధ్యక్షులు జాఫర్ షరీఫ్,జిల్లా నేతలు , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మెరుగు బాలరాజు గౌడ్,మండల పార్టీ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి,మున్సిపల్ కౌన్సిలర్లు చెంచారపు కరుణాకర్ రెడ్డి,నాని,ప్రసాద్ గౌడ్, అనిత,వివిధ గ్రామాల సర్పంచ్ లు జనార్ధన్ రెడ్డి , సత్యనారాయణ రెడ్డి,ూాజూ డైరెక్టర్ వంగల మల్లారెడ్డి,మాజీ కౌన్సిలర్ వంగల కళ్యాణి,ప్రజా ప్రతినిధులు, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీలత, మండల ప్రధాన కార్యదర్శి ప్రభాకర్,వివిధ వార్డ్



అధ్యక్షులు విజయ్, జనార్ధన్, మల్లేష్,మల్లారెడ్డి,స్టాలిన్, సోమయ్య,శివ,సిద్ధులు, ప్రకాష్, సీనియర్ నాయకులు సమ్మయ్య, ఇస్మాయిల్ , యాదగిరి, పిడుగు రమేష్ వెంకట్ రెడ్డి,,వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు,మహిళా కాంగ్రెస్ నేతలు,నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను కలిసి న బిసి రాష్ట్ర నాయకులు

మేకార్తి దినపత్రిక, మే 21 నిజామాబాద్ జిల్లా ఇన్చార్జ్ కే. నగేష్



ఈరోజు ఉదయం రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మాత్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ గౌడ్ ని మినిస్టర్ క్వార్టర్స్ లో రోడ్ నెంబర్ 12 బంజారాహిల్స్ లో కలవడం జరిగింది జూన్2వ తేదీన ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయాలని మరియు టికెట్ కొనుగోలు బాధ్యత ప్యాసింజర్ పై ఉంచాలని మరియు బీసీ ఉద్యోగులకు సంబంధించిన సీతారాంశాలతో కూడుకున్న విజ్ఞాన పత్రము ఇవ్వడం జరిగినది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు శ్రీ జాజుల శ్రీనివాస్ గౌడ్ టీజీ ఎస్ .ఆర్ .టి .సి. బిసి. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జు. నిరంజన్ మరియు జోనల్ కమిటీ సభ్యులు రీజినల్ కమిటీ సభ్యులు మరియు డిపో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# దళిత యువ రత్న అందుకున్న గుండె ఉదయ్.

మేకార్తి దినపత్రిక మే 21 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

సామాజిక న్యాయం, బహుజన హక్కులు, బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాల సాధన కోసం నిరంతరం పోరాటం చేస్తూ ప్రజా సేవలో ముందుండే బీఎస్పీ ధూల్మిట్ట మండల అధ్యక్షుడు గుండె ఉదయ్‌ను తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మక “దళిత యువ రత్న” అవార్డుతో ఘనంగా సత్కరించింది. హైదరాబాద్‌లోని బేగంపేట్ టూరిస్ట్ ప్లాజాలో బుధవారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో గుండె ఉదయ్ కి అవార్డును తెలంగాణ రాష్ట్ర మహనీయుల ఉత్సవాల కమిటీ చైర్మన్ డా. అల్లిబిల్లి మహేందర్ అందించారు. సమాజంలో వెనుకబడిన వర్గాల హక్కుల కోసం ఆయన చేస్తున్న కృషి, యువతలో చైతన్యం కల్పించే కార్యక్రమాలు, బహుజన భావజాల ప్రచారం, ప్రజా సమస్యలపై నిరంతర పోరాటాన్ని గుర్తిస్తూ ఈ పురస్కారం ప్రదానం చేశారు. గ్రామీణ స్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ, సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం, అంబేద్కర్ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, బహుజన నాయకుడు కాన్షీరామ్ మిషన్ లో కార్యకర్తగా యువతను సామాజిక ఉద్యమాల వైపు మళ్లించడం వంటి అంశాల్లో గుండె ఉదయ్ ప్రత్యేక గుర్తింపు పొందారు. ఈ సందర్భంగా గుండె ఉదయ్ మాట్లాడుతూ, “ఈ అవార్డు నా వ్యక్తిగత గౌరవం మాత్రమే కాదు, బాబాసాహెబ్ ఆశయాల కోసం పోరాడుతున్న ప్రతి బహుజన కార్యకర్తకు దక్కిన గౌరవం. సమాజంలో అణగారిన వర్గాలకు న్యాయం



జరిగే వరకు నా పోరాటం కొనసాగుతుంది” అని అన్నారు.

# ధాన్యం అన్ లోడింగ్ కోసం హమాలీల సంఖ్య పెంచాలి

**- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**- ధాన్యం కొనుగోలు ప్రక్రియపై టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించిన కలెక్టర్**

మేకార్తి దినపత్రిక మే-21: రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి



ధాన్యం అన్ లోడింగ్ చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని, హమాలీల సంఖ్యను పెంచాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ధాన్యం సేకరణ, తూకం వేసిన బస్తాల తరలింపు, వాహనాలు, హమాలీల సంఖ్య పెంచడం, మిల్లుల్లో ధాన్యం అన్ లోడింగ్, ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ వేగవంతం చేయడం, తదితర అంశాలపై గురువారం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, పౌర సరఫరాలు, సహకార శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, మెప్మా, వ్యవసాయ, తదితర శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ముఖ్యంగా ఇప్పటికే లారీలు, ట్రాక్టర్ల ద్వారా మిల్లులకు అపరెల్ పార్క్ కు తరలించిన వాహనాలు అన్ లోడ్ చేయడం వేగవంతం చేయాలని ఆదేశించారు. ఎన్ని వాహనాలు మిల్లుల వద్ద ఉన్నాయో సంబంధిత అధికారులను ఆరా తీశారు. గన్నీ బ్యాగులు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. వర్షాలు పడితే కొనుగోలు చేసిన ధాన్యం తడవకుండా టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు బాధ్యతగా వ్యవహరించాలని, ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ వేగవంతం చేసేలా పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.

# అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి:

**- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్**

మేకార్తి దినపత్రిక

అంగన్వాడి ఉద్యోగులకు ఏప్రిల్ నెల వేతనం వెంటనే చెల్లించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ డిమాండ్ చేశారు. బుధవారం అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని గండుగులపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సిసి వసంతరావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పిట్టల అర్జున్ మాట్లాడుతూ అంగన్వాడి టీచర్లు హెల్పర్లకు ఏప్రిల్ నెల వేతనం ఇంతవరకు రాలేదని వేసవిలో పెళ్లిళ్లు పెన్షన్లు ఎక్కువగా ఉంటాయని ఇలాంటి సందర్భాల్లో వేతనాలు రాకపోతే ఎంత ఇబ్బందిగా ఉంటుందో ప్రభుత్వం ఆలోచించాలని అంగన్వాడి ఉద్యోగులు ఆర్థిక ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడుతున్నారని అన్నారు. కొత్తగా ఇచ్చిన సెల్ ఫోన్లు పనిచేయడం లేదని వీటిని వెంటనే వెనక్కి తీసుకుని అన్ని యాప్స్ సౌకర్యాలతో 5జి నెట్వర్క్ ఫోన్లు అందజేయాలని అన్నారు. ఐసిడిఎస్ వ్యవస్థకు అత్యంత ప్రమాదకరమైన కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నూతన విద్యా విధానం చట్టాన్ని వ్యతిరేకిస్తూ రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేయాలని,



అంగన్వాడి ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని,కనీస వేతనం 18 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు సోయం సూరమ్మ నడిది కృష్ణవేణి జయ సుజాత తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి టాపర్లకు బహుమతులు అందజేయనున్న మాజీ కౌన్సిలర్ అప్ప శివ

**ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ**

మేకార్తి దినపత్రిక



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణ కేంద్రంలోని పదవ తరగతి వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించి టాపర్లుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులతో పాటు వారితోషికం అందజేయనున్నట్లు అచ్చంపేట మున్సిపల్ మాజీ కౌన్సిలర్ అప్ప శివ తెలిపారు. ఈనెల 21వ తేదీ సాయంత్రం లోపు 400కు పైగా మార్కులు సాధించిన విద్యార్థుల మెమో జిరాక్స్ అప్ప శివ జువెలర్స్ లో అందజేయాలని తెలిపారు. ఈనెల 23వ తేదీ నా అంబేద్కర్ చౌరస్తాలో జరిగే కార్యక్రమంలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు బహుమతులతో పాటు అధికమార్కులు సాధించిన విద్యార్థులకు మొదటి బహుమతి 20వేల రూపాయలు రెండో బహుమతి పదివేల రూపాయలు మూడవ బహుమతి 5000 రూపాయలు అచ్చంపేట స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ గారి చేతుల మీదుగా అందజేస్తారని ఆయన తెలిపారు.

# ఉప్పునుంతల నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన పి మహేష్

**శాలువాతో సన్మానించిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ కమిటీ సభ్యులు**

మేకార్తి దినపత్రిక



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం ఉప్పునుంతల మండలం నూతనంగా బాధ్యతలు చేపట్టిన సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పి. మహేష్ ని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు దుమార్ల భాస్కర్ ఆదేశాల మేరకు మర్యాదపూర్వకంగా కలిసి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ కమిటీ సభ్యులచే శాలువాతో సన్మానం చేయడం జరిగింది. అనంతరం మండలంలోని పలు సమస్యలపై చర్చించి వివరాలు తెలుసుకున్నారు. మండల ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉంటానని ఎస్ఐ హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షులు పెరుమాండ్ల వెంకటేష్, అచ్చంపేట డివిజన్ ఉపాధ్యక్షులు కాట్రావత్ శీను, ప్రచార కార్యదర్శి జి లక్ష్మీనారాయణ, కాలూరి మల్లేష్ , కమిటీ సభ్యులు చిక్కుడు అమృత్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# తేనెటీగల పెంపకం తో చెంచులకు ఉపాధి కల్పిస్తామని హామీ

**ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు.... ఎమ్మెల్యే వంశీకృష్ణ**



మేకార్తి దినపత్రిక

నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం నల్లమల్ల అడవుల్లో జీవనం కొనసాగిస్తున్న చెంచులకు తేనెటీగల పెంపకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం స్వయం ఉపాధి కల్పిస్తుందని అచ్చంపేట స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ హామీ ఇచ్చారు. అమ్రాబాద్ మండలం మన్ననూర్ పరిధిలోని మల్లాపూర్ చెంచుపెంటను ఆయన సందర్శించి ఓ స్వచ్ఛంద సంస్థ సమకూర్చిన తేనెటీగల పెంపకం పెట్టెలను లబ్ధిదారులకు అందజేశారు. అదేవిధంగా పేదరికంతో బాధపడుతున్న సొంత గృహం లేని పేదలకు ఇందిరమ్మ ఇళ్ళను కేటాయిస్తున్నట్లుగా తెలిపారు. చెంచు కాలనీలోని నూతన ఇందిరమ్మ ఇళ్ళను ఆయన ప్రారంభించారు. ప్రతి పేద కుటుంబానికి ఇల్లు అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎండి రహీం, గ్రామ సర్పంచ్ మంజుల రాజారాం, పంచాయతీ కార్యదర్శి బీముడు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కోసం 119 నియోజకవర్గాలకు గాను ఇన్చార్జిలుగా నియమించిన బీఆర్ఎస్ అధినేత కేసిఆర్ .

**బి ఆర్ ఎస్ పార్టీ డిజిటల్ సభ్యత్వ నమోదు ఇంచార్జీ లు .. ఉమ్మడి పది జిల్లాల వారీగా**

మేకార్తి దినపత్రిక మే 21 ప్రతినిధి



**ఆదిలాబాద్ జిల్లా:**

సిర్పూర్ నియోజకవర్గానికి శ్రీ పాటిమీది జగన్ మోహన్ రావు,
చెన్నూర్ (ఎస్సీ)– శ్రీ తిప్పని లింగన్న బెల్లంపల్లి (ఎస్సీ)– శ్రీ మిర్యాల రాజిరెడ్డి మంచిర్యాల– శ్రీ కౌశిక హరి ఆసిఫాబాద్ (ఎస్టీ)– శ్రీ తొంగల సత్యనారాయణ ఖానాపూర్ (ఎస్టీ)– శ్రీమతి సుమిత్ర ఆనంద్ తనోబా ఆదిలాబాద్ -- రాథోడ్ జనార్దన్ బోథ్ (ఎస్టీ) – శ్రీ ఎ. శ్రీకాంత్ రెడ్డి నిర్మల్ – శ్రీ మూల రాజిరెడ్డి ముధోల్ – శ్రీ రఘువీర్ సింగ్ బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు ఇన్చార్జిలుగా నియమించారు.

**నిజామాబాద్ జిల్లా:**

ఆర్మూర్‌కు శ్రీ కాంతారెడ్డి తిరుపతి రెడ్డి, బోధన్‌కు శ్రీ డి. విఠల్ రావు, జుక్కల్ (ఎస్సీ)కు శ్రీ మాటం భిక్షపతి, బాన్సువాడకు శ్రీ తోట ఆగయ్య, ఎల్లారెడ్డికి శ్రీ దఫేదార్ రాజు, కామారెడ్డికి మాజీ ఎమ్మెల్సీ శ్రీ సేరి సుభాష్ రెడ్డి, నిజామాబాద్ అర్బన్‌కు శ్రీ రవీందర్ సింగ్, నిజామాబాద్ రూరల్‌కు శ్రీ గిర్ధావర్ గంగాధర్, బాల్కొండకు శ్రీమతి దావా వసంతను సభ్యత్వ నమోదు ఇన్చార్జిలుగా నియమించారు.

**కరీంనగర్ జిల్లా:**

కోరుట్లకు శ్రీ లోక బాపు రెడ్డి, జగిత్యాలకు మాజీ ఎమ్మెల్యే శ్రీ కె. విద్యాసాగర్ రావు, ధర్మపురి (ఎస్సీ)కు శ్రీమతి మూల విజయ రెడ్డి, రామగుండానికి శ్రీ ఎనుగు రవీందర్ రెడ్డి, మంథనికి శ్రీ వీర్ల వెంకటేశ్వర్ రావు, పెద్దపల్లికి ఎమ్మెల్సీ శ్రీ పి. వెంకట్రామిరెడ్డి, కరీంనగర్‌కు శ్రీ కొండూరి రవీందర్ రావు, చొప్పదండి (ఎస్సీ)కు శ్రీ పన్యాల భూపతి రెడ్డి, వేములవాడకు శ్రీ గుడూరి ప్రవీణ్, సిరిసిల్లకు శ్రీమతి తుల ఉమ, మానకొండూర్ (ఎస్సీ)కు శ్రీ పెరాల రవీందర్ రావు, హుజూరాబాద్‌కు డాక్టర్ చిరుమిల్ల రాకేష్, హుస్నాబాద్‌కు జివి రామకృష్ణారావును సభ్యత్వ నమోదు ఇన్చార్జిలుగా నియమించారు.

**మెదక్ జిల్లా:**

సిద్దిపేటకు ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి, మెదక్‌కు మాజీ ఎమ్మెల్సీ ఫారూక్ హుస్సేన్, నారాయణఖేడ్‌కు శ్రీ జైపాల్ రెడ్డి, అందోల్ (ఎస్సీ)కు శ్రీ పట్నం మాణిక్యం, నర్సాపూర్‌కు శ్రీ నరహరి రెడ్డి, జహీరాబాద్ (ఎస్సీ)కు శ్రీ దేవీ ప్రసాద్, సంగారెడ్డికి శ్రీ చంద్ర గౌడ్, పటాన్‌చెరుకు శ్రీ ఎర్రోళ్ల శ్రీనివాస్, దుబ్బాకకు శ్రీ కాసాల బుచ్చిరెడ్డి, గజ్వేల్‌కు శ్రీ రాధాకృష్ణ శర్మను సభ్యత్వ నమోదు ఇన్చార్జిలుగా నియమించారు.

**రంగారెడ్డి జిల్లా:**

మెడ్చల్‌కు శ్రీ రాగిడి లక్ష్మారెడ్డి, మల్కాజిగిరికి శ్రీ నందికంటి శ్రీధర్, కుత్బుల్లాపూర్‌కు ఎమ్మెల్సీ శ్రీ కె. నవీన్ రావు, కూకట్‌పల్లికి శ్రీ గజ్జెల నాగేశ్, ఉప్పల్‌కు శ్రీ గొంగిడి మహేందర్ రెడ్డి, ఇబ్రహీంపట్నానికి మాజీ ఎమ్మెల్సీ శ్రీ స్వామి గౌడ్, ఎల్బీనగర్‌కు శ్రీ నాగేశ్ ముదిరాజ్, మహేశ్వరానికి ఎమ్మెల్సీ శ్రీమతి వాణీదేవి, రాజేంద్రనగర్‌కు శ్రీ రావుల శ్రీధర్ రెడ్డి, శేరిలింగంపల్లికి ఎమ్మెల్సీ శ్రీ శంభిపూర్ రాజు, చేవెళ్ల (ఎస్సీ)కు శ్రీ రాంబాబు యాదవ్, పరిగికి శ్రీ ఎంఎన్ శ్రీనివాస్, వికారాబాద్ (ఎస్సీ)కు శ్రీ గట్టు రాంచందర్ రావు, తాండూరుకు శ్రీ విప్లవ్ కుమార్‌ను సభ్యత్వ నమోదు ఇన్చార్జిలుగా నియమించారు.

**హైదరాబాద్ జిల్లా**

ముషీరాబాద్‌కు శ్రీ వెంకట్ రెడ్డి (అంబర్‌పేట్), అంబర్‌పేట్‌కు శ్రీ కోలేటి దామోదర్ గుప్తా, ఖైరతాబాద్‌కు ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్, జూబ్లీహిల్స్‌కు మాజీ ఎమ్మెల్యే శ్రీ విష్ణువర్ధన్ రెడ్డి, సనత్‌నగర్‌కు శ్రీ గోసుల శ్రీనివాస్ యాదవ్, సికింద్రాబాద్‌కు మాజీ ఎమ్మెల్సీ శ్రీ ఎండీ సలీం, సికింద్రాబాద్ కంటోన్మెంట్ (ఎస్సీ)కు శ్రీ మన్నె క్రిశాంక్, నాంపల్లికి శ్రీ షేక్ అబ్దుల్లా సోహైల్, కార్వాన్‌కు శ్రీ ఇనాయత్ అలీ బాక్రీ, గోషామహల్‌కు శ్రీ గౌండ్ల నాగేందర్ గౌడ్, చార్మినార్‌కు శ్రీ అలీ బిన్ ఇబ్రహీం మస్కతి, చాంద్రాయణగుట్టకు శ్రీమతి షాహీన్ అఫ్రోజ్, యాకుత్‌పురాకు శ్రీ అర్షద్ అలీ ఖాన్, బహదూర్‌పురాకు శ్రీ ఎస్.ఎ. ఖైసర్, మలక్‌పేట్‌కు శ్రీ మహమ్మద్ ఆజమ్ అలీని సభ్యత్వ నమోదు ఇన్చార్జిలుగా నియమించారు.

**మహబూబ్‌నగర్ జిల్లా:**

కొడంగల్‌కు ఎమ్మెల్సీ శ్రీ నవీన్ కుమార్ రెడ్డి, నారాయణపేటకు శ్రీ రాజీవ్ సాగర్, మహబూబ్‌నగర్‌కు శ్రీ వాల్యా నాయక్, జడ్చర్లకు శ్రీమతి పాల్వాయి శ్రవంతి, దేవరకద్రకు శ్రీ పల్లె రవికుమార్, మక్తల్‌కు శ్రీ దూదిమెట్ల బాలరాజు, వనపర్తికి శ్రీ మహమ్మద్ ఇంతియాజ్ ఇషాక్, గద్వాలకు శ్రీ ఆంజనేయ గౌడ్, అలంపూర్ (ఎస్సీ)కు ఎమ్మెల్సీ శ్రీ చల్లా వెంకట్రామిరెడ్డి, నాగర్‌కర్నూలుకు శ్రీ జహంగీర్, అచ్చంపేట (ఎస్సీ)కు శ్రీ శుభప్రద్ పటేల్ నూలి, కల్వకుర్తికి శ్రీమతి రాజిని సాయిచంద్, షాద్‌నగర్‌కు శ్రీ బైకాని శ్రీనివాస్ యాదవ్, కొల్లాపూర్‌కు శ్రీ అల్లిపురం వెంకటేశ్వర్ రెడ్డిని సభ్యత్వ నమోదు ఇన్చార్జిలుగా నియమించారు.

**నల్గొండ జిల్లా:**

దేవరకొండ (ఎస్టీ)కు శ్రీ చింతల వెంకటేశ్వర్ రెడ్డి, నాగార్జునసాగర్‌కు మాజీ ఎమ్మెల్యే శ్రీ బుడిద భిక్షమయ్య గౌడ్, మిర్యాలగూడకు మాజీ ఎంపీ శ్రీ బి. లింగయ్య యాదవ్, హుజూర్‌నగర్‌కు శ్రీ కంచర్ల కృష్ణారెడ్డి, కోదాడకు శ్రీ తిప్పన విజయసింహా రెడ్డి, సూర్యాపేటకు శ్రీ ఈస్లావత్ రాంచందర్ నాయక్, నల్గొండకు ఎమ్మెల్సీ శ్రీ ఎంసీ కోటి రెడ్డి, మునుగోడుకు శ్రీ వెంకట నారాయణ గౌడ్, భువనగిరికి శ్రీ క్యామ మల్లేష్, నకిరేకల్ (ఎస్సీ)కు శ్రీ గుజ్జా దీపిక యుగంధర్ రావు, తుంగతుర్తి (ఎస్సీ)కు ఏలగందుల వెంకటేశ్వర్, ఆలేరు కు శ్రీ బండా నరేందర్ రెడ్డిని సభ్యత్వ నమోదు ఇన్చార్జిలుగా నియమించారు.

**ఖమ్మం జిల్లా:**

పినపాక (ఎస్టీ)కు శ్రీ దిండిగల రాజేందర్, ఇల్లందు (ఎస్టీ)కు శ్రీ చాడ కిషన్ రెడ్డి, ఖమ్మంకు శ్రీ అనుగుల రాకేష్ రెడ్డి, పాలేరుకు ఎమ్మెల్సీ శ్రీ తాతా మధు, మధిర (ఎస్సీ)కు మాజీ ఎంపీ శ్రీ నామా నాగేశ్వరరావు, వైరా (ఎస్టీ)కు శ్రీ ఆర్‌జేసీ కృష్ణ, సత్తుపల్లి (ఎస్సీ)కు శ్రీ కురాకుల నాగభూషణం, కొత్తగూడెంకు ఎంపీ శ్రీ వద్దిరాజు రవిచంద్ర, అశ్వారావుపేట (ఎస్టీ)కు శ్రీ ఉప్పల వెంకటరమణ, భద్రాచలం (ఎస్టీ)కు శ్రీ రావలపల్లి రామ్ ప్రసాద్‌ను

**సభ్యత్వ నమోదు ఇన్చార్జిలుగా నియమించారు.**

వరంగల్ జిల్లా: జనగామకు శ్రీ బండా శ్రీనివాస్, ఘనపూర్ (ఎస్సీ)కు శ్రీ నాగుర్ల వెంకన్న, పాలకుర్తికి శ్రీ ఎం. సుధీర్ కుమార్, డోర్నకల్ (ఎస్టీ)కు మాజీ ఎంపీ శ్రీమతి మాలోత్ కవిత, మహబూబాబాద్ (ఎస్టీ)కు శ్రీ వై. సతీష్ రెడ్డి, నర్సంపేటకు మాజీ ఎమ్మెల్యే శ్రీ ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, పరకాలకు శ్రీ సమ్మా రావు, వరంగల్ పశ్చిమకు శ్రీ కె. వాసుదేవ రెడ్డి, వరంగల్ తూర్పుకు శ్రీ మర్రి యాదవ రెడ్డి, వర్ధన్నపేట (ఎస్సీ)కు శ్రీ మసూద్, భూపాలపల్లికి శ్రీ రామస్వామి నాయక్, ములుగు (ఎస్టీ)కు శ్రీమతి గంద్ర జ్యోతిని.. బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు ఇన్చార్జిలుగా నియమించింది.

# ఎండల తీవ్రత తీసుకోవాల్సిన జాగ్రత్తలపై డాక్టర్ సురేష్ కంసోజి ప్రత్యేక ఇంటర్వ్యూ!

మేకార్తి దినపత్రిక

రాష్ట్రంలో రోజురోజుకు ఎండల తీవ్రత పెరుగుతూ, వడగాల్పులు (హీట్‌వేవ్) రికార్డు స్థాయిలో నమోదవుతున్న నేపథ్యంలో ప్రజలు ఆరోగ్యపరంగా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? వడదెబ్బ బారిన పడకుండా ఉండాలంటే ఏమి చేయాలి అనే అంశాలపై ప్రముఖ వైద్యులు ప్రత్యేక సూచనలు అందించారు.ప్రశ్న:ఈ తీవ్రమైన వేసవిలో ప్రజలు ఎదుర్కొనే ప్రధాన ఆరోగ్య సమస్యలు ఏమిటి? డాక్టర్ సురేష్ కంసోజి:ఈ కాలంలో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల సెల్సియస్‌కు మించి నమోదవుతుండటంతో శరీరం త్వరగా డీహైడ్రేషన్‌కు గురవుతుంది. దీని వల్ల నీరసం, కండరాల నొప్పులు (క్రాంప్స్), తీవ్రమైన తలనొప్పి, తల తిరగడం, వాంతులు మరియు స్పృహ తప్పడం వంటి సమస్యలు తలెత్తుతాయి. నిర్లక్ష్యం చేస్తే ఇది హీట్ స్ట్రోక్ (వడదెబ్బ)గా మారి ప్రాణాపాయానికి దారితీసే ప్రమాదం ఉంది.ప్రశ్న:వడదెబ్బ తగలకుండా రోజువారీగా ప్రజలు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి డాక్టర్ సురేష్ కంసోజి:చిన్నచిన్న జాగ్రత్తలు తీసుకుంటే వడదెబ్బను చాలా వరకు నివారించవచ్చు.దాహం కోసం ఎదురు చూడకుండా తరచూ నీరు తాగాలి.ప్రతి గంటకోసారి సరిపడా నీటిని తీసుకోవడం మంచిది.కేవలం నీళ్లు మాత్రమే కాకుండా ఓఆర్ఎస్ ద్రావణం, మజ్జిగ, లస్సీ, నిమ్మరసం, కొబ్బరినీళ్లు వంటి సహజ పానీయాలు ఎక్కువగా తీసుకోవాలి.బయటకు వెళ్లేటప్పుడు పలుచని, లైట్ కలర్ కాటన్ దుస్తులు ధరించాలి.తలను గొడుగు, టోపీ లేదా తువాలుతో కప్పుకోవాలి.ప్రశ్న: ఈ ఎండల్లో కూలీలు, కార్మికులు లేదా యాజమాన్యాలు ఎలాంటి జాగ్రత్తలు పాటించాలి డాక్టర్ సురేష్ కంసోజి:ఎండలో పనిచేసే వారు మరింత అప్రమత్తంగా ఉండాలి.మధ్యాహ్నం 12 గంటల నుంచి 3 గంటల వరకు కఠినమైన పనులు పూర్తిగా నిలిపివేయాలి.పనులను ఉదయం లేదా సాయంత్రం వేళలకు మార్చుకోవాలి.ప్రతి గంట పని తర్వాత కనీసం 5 నిమిషాలు నీడలో విశ్రాంతి తీసుకోవాలి.పని ప్రదేశాల్లో తాగునీరు,



నీడ, గాలి సౌకర్యాలు తప్పనిసరిగా ఉండాలి.ప్రశ్న:ఎవరికైనా వడదెబ్బ తగిలితే ప్రాథమికంగా ఎలాంటి చికిత్స అందించాలి డాక్టర్ సురేష్ కంసోజి:ఎవరైనా ఎండ తీవ్రతకు స్పృహ తప్పినా లేదా తీవ్రమైన జ్వరంతో బాధపడుతున్నా వెంటనే ఈ చర్యలు తీసుకోవాలి:బాధితుడిని వెంటనే చల్లటి గాలి వచ్చే నీడ ప్రదేశానికి తరలించాలి.తడి గుడ్డ లేదా ఐస్ టవల్స్‌తో శరీరాన్ని తుడవాలి.ఫ్యాన్ గాలి తగిలేలా చూడాలి.

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com